


ధార్మిక చింతనకు ప్రతీక

ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ నెల ఉపవాసాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మసీదులు ముస్తాబయ్యాయి. 8లో



బలివే ఆదాయం లెక్కింపు

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా బలివే రామలింగేశ్వరస్వామి ఆలయానికి హుండీల ద్వారా రూ.14.47 లక్షల ఆదాయం వచ్చింది. 8లో



న్యూస్‌రీల్

ప్రారంభించిన భవనాలకు మళ్లీ ప్రారంభోత్సవమా?

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ విమర్శ



కాళ్ల : ఉండి నియోజకవర్గంలో ఎమ్మెల్యే తీరు హాస్యాస్పదంగా ఉందని, ప్రారంభించిన ప్రభుత్వ భవనాలను మరలా ప్రారంభించి ఆనందం పొందుతున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు ఘాటుగా విమర్శించారు. పెదఅమిరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఆకివీడు మండలం కుప్పనపూడిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నూతనంగా నిర్మించి ప్రారంభించిన ప్రభుత్వ భవనాలను ఎమ్మెల్యే రామరాజు జనసేన, టీడీపీ కార్యకర్తలతో కలిసి సోమవారం మరో మారు ప్రారంభించడాన్ని ఖండించారు. లక్షలాది రూపాయలతో ప్రతిష్టాత్మకంగా సచివాలయం, రైతుభరోసా, హెల్త్ క్లినిక్ భవనాలను ఆకివీడు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నంద్యాల సీతారామయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వం సుందరంగా తీర్చిదిద్దిందన్నారు. వీటిని ఈనెల 5న ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ ప్రారంభిస్తే.. వాటిని ఎమ్మెల్యే రామరాజు నిర్మించినట్టు మరలా ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. గత టీడీపీ హయాంలో కూడా ఇలానే చేసిన చోటే మరోమారు శంకుస్థాపనలు చేసి ప్రజల ఆగ్రహానికి గురైన విషయాన్ని గుర్తుచేశారు. మీరు నిర్మించిన భవనాలు ఉంటే వాటిని ప్రారంభించుకోండని, అంతేగాని ఎవరో కట్టించి ప్రారంభం చేసినవి మళ్లీ ఎలా ప్రారంభిస్తారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రామరాజు ఇలాంటి చేష్టలు మానుకోవాలని హితవు పలికారు.

స్పందనలో 253 అర్జీలు



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

భీమవరం (ప్రకాశం చౌక్): జగనన్నకు చెబుదాం–స్పందన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి 'జగనన్నకు చెబుదాం–స్పందన' కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాటఆలడుతూ అర్జీల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారులను సంతృప్తి కలిగించేలా ఉండాలన్నారు. గడువులోపు పరిష్కారం చూపాలని ఆదేశించారు. స్పందనలో 253 ఫిర్యాదులు అందాయన్నారు. జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఇన్ చార్జి రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచార సామగ్రిని గుర్తించాలి

జిల్లాలో ఇప్పటికే ప్రదర్శించిన వివిధ రాజకీయ పార్టీల ప్రచార సామగ్రిని ముందుగా గుర్తించి జాబితాను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

జేసీగా ప్రవీణ్ ఆదిత్య



భీమవరం (ప్రకాశం చౌక్): పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి కాకినాడ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పశ్చిమగోదావరి జేసీగా ప్రవీణ్ ఆదిత్యను నియమించారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ చేసింది.

ధైర్యంగా ఫిర్యాదు చేయాలి

భీమవరం: ప్రజలు తమ సమస్యలపై ధైర్యంగా ఫిర్యాదు చేస్తే చట్టప్రకారం విచారణ చేసి న్యాయం చేస్తామని ఎస్పీ వేజెండ్ల అజిత అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం పోలీసు స్పందన నిర్వహించారు. 20 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీసుల అధికారులతో ఫోన్‌లో ఎస్పీ అజిత మాట్లాడారు.

ఇంటర్ పరీక్షలకు 97 శాతం హాజరు

భీమవరం: జిల్లాలో సోమవారం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఆర్ఐఓ కె.చంద్రశేఖరబాబు తెలిపారు. 50 కేంద్రాల్లో 97 శాతం హాజరు నమోదైందన్నారు. జనరల్ పరీక్షకు 13,202 మందికి 12,889 మంది, ఒకేషనల్ పరీక్షకు 1,424 మందికి 1,338 మంది హాజరయ్యారని ఎక్కడా మాల్‌ప్రాక్టీసు కేసులు నమోదు కాలేదని చెప్పారు.

12,684 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు జిల్లాలోని 51 కేంద్రాల్లో సోమవారం ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు మ్యాథ్స్–బీ, జువాలజీ, హిస్టరీ –2 పరీక్షలు నిర్వహించారు. 13,145 మంది విద్యార్థులకు 12,684 మంది హాజరయ్యారు.

జగనన్న సంక్షేమ సందేశం

ఇంటింటా జగనన్న లేఖ

- ప్రభుత్వ సాయాన్ని వివరిస్తున్న వైనం
- జిల్లాలో 5.17 లక్షల కుటుంబాలకు అందజేత
- 99 శాతం హామీలను అమలు చేసిన సీఎం జగన్



పాలకోడేరు మండలం కొండేపూడిలో జగనన్న లేఖలు అందుకున్న మహిళలు

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజల జీవన ప్రమాణాల మెరుగుకు విశేషంగా కృషిచేశారు. పేదరికం నుంచి ప్రజలను బయటకు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకున్నారు. దీనిలో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన, ఇవ్వని హామీలను అమలుచేస్తూ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ 58 నెలల పాలనలో నవరత్నాలతో పాటు మరిన్ని పథకాలు అందించి ప్రజలకు భరోసాగా నిలిచారు. ఈ నేపథ్యంలో ప్రతి కుటుంబం రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు లబ్ధి పొందింది. ఈ మేరకు ప్రతి కుటుంబానికీ ప్రభుత్వ లబ్ధిని వివరించేలా 'చెప్పాడంటే చేస్తాడంతే' పేరిట వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

5 లక్షల కుటుంబాలకు పైగా లబ్ధి

ప్రతి ఇంటికీ చెప్పాడంటే చేస్తాడంతే, గడపగడపకు సంక్షేమం పేరిట సీఎం జగన్ స్వయంగా రాసిన లేఖ సందేశాన్ని పంపిస్తున్నారు. ఈ లేఖలో లబ్ధిదారులకు పథకాల లబ్ధి, రుణమాఫీ తదితర వివరాలు పొందుపరుస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 5.17 లక్షల కుటుంబాలకు వలంటీర్ల ద్వారా ఈ లేఖలను అందించే కార్యక్రమం చేపట్టారు. దాదాపు 5 లక్షల కుటుంబాలు నవరత్న పథకాలు, ఇతర సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఉన్నారు. లేఖలో సీఎం జగన్ సందేశంతో పాటు పాఠశాలలు, ఆస్పత్రుల అభివృద్ధి, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంచడం, 3,257 చికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చడం, సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, ఫ్యామిలీ ఫిజీషియన్, గ్రామాల్లో ప్రభుత్వం భవనాల నిర్మాణం తదితర వివరాలు పొందుపర్చారు. 'మీ బిడ్డ పాలనలో మీ ఇంటిలో మంచి జరిగి ఉంటే మీ బిడ్డను మరలా ఆశీర్వదించండి' అని లేఖలో సీఎం జగన్ పేర్కొన్నారు. అలాగే 129 హామీలకు గాను 128 హామీలను అమలుచేశానని వివరించారు.

సంక్షేమ పథకాల అమలు

పథకం	లబ్ధిదారుల సంఖ్య	లబ్ధి (రూ.కోట్లలో)
వైఎస్సార్ ఆసరా	1,02,352	1,067.35
కళ్యాణమస్తు	2,364	16.63
వైఎస్సార్ చేయూత	2,72,111	552.88
అమ్మఒడి	2,46,525	597.62
రైతు భరోసా	2,25,883	282.59
సున్నావడ్డీ రుణాలు	2,64,719	14.02
పంటల బీమా	4,08,244	209.15
సున్నావడ్డీ (డ్వాక్రా)	11,65,513	110.51
పెన్షన్ కానుక	6,63,121	1,156.76
వసతి దీవెన	59,871	80.70
విద్యా దీవెన	67,937	119.64
కాపు నేస్తం	2,24,286	79.40
నేతన్న నేస్తం	2,052	10.98
జగనన్న చేదోడు	12,593	13.54
వాహన మిత్ర	13,201	16.85
ఆరోగ్య ఆసరా	48,025	13.25
ఈబీసీ నేస్తం	12,286	19.02
ఆరోగ్యశ్రీ	80,18,034	61.76
జగనన్న తోడు	15,32,140	28.75
విద్యా కానుక	3,44,371	25.03
కంటి వెలుగు	1,87,861	26.43



పాలకొల్లులో మహిళకు లబ్ధి వివరాలు తెలియజేస్తున్న వలంటీర్ లావణ్య

పథకాలు ఆదుకున్నాయి



సీఎం జగన్ మేలు మరువలేం. నాకు మొత్తంగా రూ.1.40 లక్షల లబ్ధి కలిగింది. జగనన్న పంపిన లేఖలో పథకాల వివరాలు వాస్తవంగా ఉన్నాయి. ఇందులో ఆయన రాసిన ప్రతి మాట వాస్తవం. నాకు అందించిన సాయం నా కుటుంబానికి తోడుగా నిలిచింది. మహిళలంతా సీఎం జగన్ మేలు మరువలేం.

– సీహెచ్ మంగకుమారి, కొండేపూడి

రూ.5.13 లక్షల లబ్ధి



ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా మా కుటుంబానికి రూ.5.13 లక్షల లబ్ధి చేకూరింది. చేయూత, డ్వాక్రా రుణమాఫీ, పెన్షన్ తదితర పథకాలు మా కుటుంబాన్ని ఆదుకున్నాయి. గతంలో ఎన్నడూ ఇలాంటి సాయం పొందలేదు. ఏటా ఆదుకున్నారు.

– నక్కా సూర్యకాంతం, ఏనుగువాని లంక

జగన్ మేలు మరువలేం



సీఎం జగన్ మేలు ఎప్పటికీ మరువలేం. మా కుటుంబానికి రూ.3.53 లక్షల ఆర్థిక సాయం అందింది. లేఖలో పేర్కొన్నట్టు జగనన్న తోడు, చేయూత, ఆరోగ్యశ్రీ, కోవిడ్ సాయం, సున్నావడ్డీ అన్ని పథకాలు మాకు అందాయి. లబ్ధి నా బ్యాంకు ఖాతాలో జమైంది. ఇంత మేలు చేసిన జగన్‌కు కృతజ్ఞతలు.

– పాలవర్తి దయామణి, వైవీ లంక

మహిళలే బ్రాండ్ అంబాసిడర్లు

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెంలో మహిళలకు చేయూత చెక్కు అందిస్తున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలే బ్రాండ్ అంబాసిడర్లు అని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని బలుసులమ్మవారి ఆలయ ప్రాంగణం వద్ద సోమవారం మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్ అధ్యక్షతన వైఎస్సార్ చేయూత చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతతోనే కుటుంబాలు ఆర్థిక పరిపుష్టి సాధిస్తాయన్నదే సీఎం జగన్ ఆకాంక్ష అన్నారు. ఇందుకు అనుగుణంగా పథకాలన్నీ మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం అమ్మఒడి, డ్వాక్రా రుణమాఫీ, చేయూత విద్యాదీవెన, వసతి దీవెన, రూ.3 వేల పింఛన్ వంటి పలు పథకాలు అమలు చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిగా మరోమారు గెలిపించేందుకు మహిళలంతా సిద్ధం ఉన్నారన్నారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించి 16,696 మంది మహిళలకు రూ.20.05 కోట్ల చెక్కును అందజేశారు. నియోజకవర్గంలో నాలుగు విడతల్లో చేయూత కింద రూ.83.29 కోట్లను అందించామని అన్నారు. నాయకులు కర్రి భాస్కరరావు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాల ఆంజనేయులు, కొలుకులూరి ధర్మరాజు, ఎంపీపీ దాసరి హైమావతి, బోళెం రామలక్ష్మి, బొద్దాని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతిపై పరువు నష్టం దావా వేస్తా

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



భీమవరం: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుంటున్న తనపై బురదజల్లి టీడీపీ, జనసేన కూటమికి లబ్ధి చేకూర్చడానికి ఆంధ్రజ్యోతి ప్రచురించిన అసత్య కథనంపై పరువు నష్టం దావా వేస్తానని ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం జగన్ భీమవరానికి 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తే నాలుగెకరాల భూమిని తమ కుటుంబం కొనుగోలు చేసి ఉచితంగా అందించామని, దానిని కూడా రాజకీయం చేసేలా తప్పుడు రాతలు రాస్తున్నారని మండిపడ్డారు. పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం రైతులను ఒప్పించి నిబంధనల మేరకు భూములు కొనుగోలు చేస్తే దానిలో అవినీతికి పాల్పడ్డాడని ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. తనకున్న దానిలో ఎంతో కొంత ప్రజావసరాలకు ఇవ్వడమే గానీ అడ్డదారుల్లో సంపాదించింది లేదని శ్రీనివాస్ స్పష్టం చేశారు. తనపై నిరాధారంగా వార్తలు ప్రచురించిన ఆంధ్రజ్యోతి యాజమాన్యం ఆధారాలతో కోర్టులో నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. మట్టి పూడికలు, లేఅవుట్లు, బిల్డింగ్ నిర్మాణాలకు అనుమతులు కూడా తన కనుసన్నల్లోనే జరుగుతున్నాయంటూ రాయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఇవన్నీ యథావిధిగా జరుగుతాయని, ఎమ్మెల్యేలకు ప్రమేయం ఉండదని తెలిపారు. ఎవరికైనా ఇబ్బంది ఏర్పడితే అధికారులతో మాట్లాడి వారికి న్యాయం చేయడం తప్ప అడ్డగోలుగా వ్యవహరించలేదన్నారు. చంద్రబాబు ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా 850 ఎకరాల్లో రూ.లక్ష కోట్ల కుంభకోణం చేస్తే ఆంధ్రజ్యోతి ఎందుకు వార్తలు వేయలేదని శ్రీనివాస్ ప్రశ్నించారు. తాను నిబద్ధతతో నియోజకవర్గ ప్రజల కోసం పనిచేస్తున్నానన్నారు.

రానున్నది జగన్ ప్రభంజనమే



తణుకులో ప్రజాదీవెన యాత్రలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు అర్బన్: రాష్ట్రంలో రానున్నది జగన్ ప్రభంజనమే అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. సోమవారం తణుకులో ప్రజాదీవెన యాత్ర చేపట్టారు. నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని ఎస్‌కేఎస్‌డీ మహిళా కళాశాల ప్రాంతం నుంచి జెడ్పీ బాయ్స్ హైస్కూలు ప్రాంతం వరకు సాగిన యాత్రకు విశేష స్పందన వచ్చింది. నరేంద్ర సెంటర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు కండువాలతో తిరుగుతున్న ప్రతిపక్షాలు రేపటి నుంచి మూడు కండువాలతో వస్తారని, వారి మాటలు నమ్మవద్దన్నారు. ప్రతిపక్షాల కుట్రలను ఎదుర్కొని నిలబడేందుకు తాను సిద్ధంగా ఉన్నాను మీరు సిద్ధమా అని గొంతెత్తి పిలుపునిచ్చారు. దీంతో సిద్ధం.. సిద్ధం అంటూ ప్రజలు నినాదాలతో హోరెత్తించారు. సీఎం జగన్‌కు దేవుడి దయ, ప్రజల ఆశీర్వాదాలు మెండుగా ఉన్నాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో తణుకు నియోజకవర్గానికి రూ.650 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేస్తే.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రూ.3,300 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి చేసిన విషయాన్ని ప్రజలంతా గుర్తించాలన్నారు.

ఊపిరి ఉన్నంత వరకూ..

బీసీ అయిన తనపై తణుకులో కొందరు పెత్తందార్లు బురద చల్లాలని చూశారని, అయినా ప్రజల దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యాయని మంత్రి కారుమూరి అన్నారు. ఊపిరి ఉన్నంతవరకు అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. తనకు సీఎం జగన్ అండగా నిలిచారన్నారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్‌లు నత్తా కృష్ణవేణి, బుద్దరాతి భరణిప్రసాద్, తణుకు పట్టణ, తణుకు, అత్తిలి, ఇరగవరం మండల అధ్యక్షులు మంగెన సూర్య, బోడపాటి వీర్రాజు, పైబోయిన సత్యనారాయణ, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగుతున్న దృశ్యం

మహిళా సంక్షేమానికి 'చేయూత'

చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు



రుస్తుంబాదలో మహిళలకు చెక్కు అందిస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్ : రాష్ట్రంలో మహిళా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం మండలంలోని రుస్తుంబాదలో నియోజకవర్గస్థాయి నాల్గో విడత చేయూత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏడాదికి రూ.18,750 చొప్పున నాలుగు విడతల్లో రూ.75 వేల లబ్ధి చేకూర్చారన్నారు. ఈ మొత్తంతో కొందరు మహిళలు చిన్నపాటి వ్యాపారులు నిర్వహిస్తూ స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. నరసాపురం నియోజకవర్గంలో నాలుగో విడతలో 9,714 మందికి రూ.18.24 కోట్లు మొత్తంగా 31,473 మందికి రూ.70.02 కోట్ల లబ్ధి చేకూర్చామన్నారు. చంద్రబాబు పాలనను సీఎం జగన్ పాలనను బేరీజు వేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో 35 లక్షల మంది మహిళలకు అన్ని హక్కులు కల్పిస్తూ రిజిస్ట్రేషన్ చేసి ఇళ్ల పట్టాలను అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో 70 వేల కుటుంబాలు పథకాల రూపంలో లబ్ధి పొందారన్నారు. అనంతరం లబ్ధిదారులకు చేయూత చెక్కు అందించారు. నరసాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గూడూరి ఉమాబాల మాట్లాడుతూ మహిళల స్థితిగతులు మార్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగరాజు, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్‌కెనడీ, మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, లేస్‌పార్కు అధ్యక్షురాలు పులపర్తి మహాలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

దగాకోరు చంద్రబాబు

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



ఎన్నికల శంఖారావంలో వృద్ధురాలిని పలకరిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ : ప్రజలను మభ్యపెట్టడం, మోసగించడంలో చంద్రబాబు నేర్పరి అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. సోమవారం ఆచంట నియోజకవర్గంలో సిద్ధాంతం సంపత్ వినాయకుని ఆలయం వద్ద పూజలు నిర్వహించి దొంగరావిపాలెంలో ఎన్నికల శంఖారావం పూరించారు. దొంగరావిపాలెంలో గడపగడపకు వెళ్లి సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. మహిళలు అడుగడుగునా నీరాజనం పలికారు. బాణసంచా కాల్పులతో కార్యకర్తలు హోరెత్తించారు. నియోజకవర్గంలో నలుమూలల నుంచి కార్యకర్తలు వందలాదిగా తరలిరావడంతో దొంగరావిపాలెం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌తో పోటీ పడలేని చంద్రబాబు పొత్తుల కోసం పాకులాడుతున్నారని, ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా చంద్రబాబుకు నిరాశే మిగులుతుందన్నారు. మహిళల నీరాజనం చూసి టీడీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని ఎద్దేవా చేశారు. వృద్ధులను పలకరిస్తూ ఒకటో తారీఖున వేకువజామున ఇంటి వద్దకే పింఛన్లు రావాలంటే అందరూ సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు. ఏఎంసీ చైర్మన్‌లు వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), చిల్లే లావణ్య, ఎంపీపీ కేవీఎస్‌నారాయణ రెడ్డి (వాసు), జెడ్పీటీసీలు గుంటూరి పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిణీ, మండల సర్పంచ్ చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, దండు పద్మావతి, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, పిల్లి నాగన్న, జక్కంశెట్టి చంటి, గూడూరి దేవేంద్రుడు, పార్టీ అనుబంధ విభాగాల కన్వీనర్లు, నాయకులు ఉన్నారు.

ధార్మిక చింతనకు ప్రతీక.. రంజాన్

- నేటి నుంచి ముస్లింల ఉపవాస దీక్షలు
- పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంగా నమ్మిక

చింతలపూడి: ముస్లింలకు అతి పవిత్రమైన రంజాన్ నెల ఉపవాసాలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. సోమవారం నెల వంక దర్శనంతో రంజాన్ నెల ప్రారంభమైంది. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంగా ముస్లింలు విశ్వసించే ఈ నెలంతా ఉపవాసాలు, ప్రత్యేక ప్రార్థనలు, దాన ధర్మాలతో గడుపుతారు. రోజు మొత్తం ఆరాధనలోనే ఎక్కువ సమయం గడుపుతారు. ఖురాన్ ప్రకారం రంజాన్ నెలలో విధిగా ఉపవాస వ్రతాన్ని పాటిస్తారు. రంజాన్ నెల ముస్లిం విశ్వాసుల పండుగ. అభిమానానికి, స్నేహానికి ప్రతీకగా దీనిని ఆచరిస్తారు. రంజాన్ నెలలో ముస్లింలు క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనతో అల్లాహ్‌ను ప్రార్థిస్తారు. జిల్లాలోని ఏలూరు, జంగారెడ్డిగూడెం, చింతలపూడి, నూజివీడు, కైకలూరు, పట్టణాల్లో రంజాన్ పండుగను ముస్లింలు ఏటా ఘనంగా జరుపుకుంటారు.

నిష్ఠతో ఉపవాసాలు

రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుంచి ముగిసేవరకు ముస్లింలు పగలు నిష్ఠగా (రోజా) ఉపవాస దీక్షలను పాటిస్తారు. కేవలం ఆహార పానీయాలను మానేయడం మాత్రమే రోజా కాదు. నిష్ఠ, నియమాలతో కూడుకున్న జీవన విధానాన్ని ఆచరిస్తారు. తెల్లవారుజామున ఆహారం తీసుకోవడాన్ని సహర్ అని, సాయంత్రం ఉపవాస దీక్ష విరమణలో తీసుకునే ఆహారాన్ని ఇఫ్తార్ అని అంటారు. ఇలా ప్రతి రోజూ సుమారు 13 గంటలపాటు కఠిన ఉపవాస దీక్షను అవలంభిస్తారు. ఒకవేళ ఏదైనా అనారోగ్యంతో ఉపవాసం ఉండలేక పోతే అలాంటి వారు రంజాన్ తర్వాత వాటిని పూర్తి చేయాల్సి ఉంటుంది.



చింతలపూడిలో ముస్తాబైన జామియా మసీదు

షబ్–ఎ–ఖద్ర్

రంజాన్ నెల ప్రారంభమైన 27వ రోజు షబ్–ఎ–ఖద్ర్‌ను ముస్లింలు జరుపుకుంటారు. ఈ రోజున దివ్యఖురాన్ అవతరించిందని ముస్లింల విశ్వాసం. ఈ రోజున రాత్రంతా జాగరణ చేసి ప్రార్థనలతో గడుపుతారు. ఆ రాత్రి భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసిన వారికి ఎన్నో సంవత్సరాల పాటు ప్రార్థనలు చేస్తే వచ్చే పుణ్యం దక్కుతుందని విశ్వాసం.

జకాత్

ముస్లింలకు నమాజ్, రోజా ప్రకారమే జకాత్ కూడా నిర్ణయింపబడింది. దైవం కోసం, దైవ ప్రసన్నత పొందడానికి ఒక బాధ్యతగా సంపదలో కొంత మొత్తాన్ని పేదలకు అందించడమే జకాత్ ముఖ్య ఉద్దేశం. రంజాన్ నెలలోనే ముస్లింలు విధిగా జకాత్ చెల్లిస్తారు. పేద, ధనిక అంతరాలను రూపు మాపడానికి జకాత్ తోడ్పడుతుందని నమ్ముతారు. జకాత్ అంటే పరిశుద్ధపరిచేది అని అర్థం.

ఫిత్రా

రంజాన్ నెల అంతా నమాజులు, ఉపవాసాలు, జకాత్ చెల్లించడంతో పాటు నెల ముగిసి పండుగ జరుపుకునే ముందు ఫిత్రా అంటే దానం చేస్తారు. పేదలు కూడా పండుగ రోజు సంతోషంగా పాల్గొనాలని చేసిన ఏర్పాటు ఇది. కుటుంబంలో ఎంత మంది సభ్యులు ఉంటే అందరి తరుపున విధిగా ఫిత్రా చెల్లిస్తారు. ఒక్కో ఫిత్రా కింద రెండున్నర కిలోల ఆహార ధాన్యాలు, లేదా అందుకు సమానమైన నగదు చెల్లించాలి.

పది రోజులకో ప్రత్యేకత

30 రోజుల ఉపవాస దినాల్లో ప్రతి 10 రోజులకూ ఓ ప్రత్యేకత ఉంది. మొదటి 10 రోజులు కారుణ్య దినాలుగా భావిస్తారు. అల్లాహ్ కారుణ్యం కోసం ఈ పది రోజులు ఉపవాసం ఉంటారు. 11 నుంచి 20వ రోజు వరకు క్షమాభిక్ష దినాలుగా పరిగణిస్తారు. తమ పాపాలను క్షమించమని అల్లాహ్‌ను వేడుకుంటూ ఉపవాసాలు ఉంటారు. చివరి పదిరోజులు నరకాగ్ని నుంచి కాపాడమని దువాలు చేస్తూ ఉపవాసాలు పాటిస్తారు.

హలీద

ప్రతి దినం ఇఫ్తార్ సమయంలో సేవించే హలీద (జావ)కు కొన్ని ప్రత్యేకతలు ఉంటాయి. మసాలా దినుసులతో పాటు ప్రత్యేక ఆహార పదార్థాలతో దీన్ని తయారు చేస్తారు. బొంబాయి రవ్వ, బియ్యం రవ్వ, మేక మాంసం తదితర పదార్థాలను కలిపి జావ తయారు చేస్తారు. దీనిని మట్టి పాత్రలలో సేవిస్తారు.

షవ్వాల్

ఈ విధంగా నెల అంతా పవిత్ర కార్యక్రమాలతో సాగిన ఉపవాస వ్రత దీక్ష.. షవ్వాల్ నెలవంక ప్రత్యక్షమవగానే ముస్లింలు ఉపవాసాల్ని విరమించి మరుసటి రోజున పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో సంతోషాలతో జరుపుకుంటారు. షవ్వాల్ నెల మొదటి రోజున జరుపుకునే పండుగను ఈదుల్ ఫితర్ అంటారు. ఉపవాస దీక్షలకు మసీదులను సిద్ధం చేస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు వెసులు బాటు

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటును కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సాయంత్రం ఇఫ్తార్ సమయంలో ఒక గంట ముందే ఇళ్లకు వెళ్ళేందుకు అనుమతి మంజూరు చేశారు.

దైవ భీతిని కలుగజేస్తుంది



ఉపవాసం మనిషిలో దైవభీతిని కలుగజేస్తుంది. అల్లాహ్‌కు వినమ్రంగా మారుస్తుంది. కోరికలకు కళ్లెం వేస్తుంది. ఉపవాసం ఉండే మనిషికి మనసు మీద నియంత్రణ సులువు అవుతుంది. ఆరోగ్యంతో పాటు ఇతరుల పట్ల సోదరభావం పెరుగుతుంది. ఆకలితో ఉన్నవారు, అవసరాలతో ఉన్న వారిపై దయాభావం పెరుగుతుంది. త్యాగ నిరతిని పెంపొందించే ఉపవాస దీక్షలు ప్రతి ముస్లిం విధిగా చేయాలి.

– మహమ్మద్ అబ్దుల్ వదూద్, జామియ మస్జిద్ ఇమామ్

క్లుప్తంగా

మురుగు బోదెలోకి దూసుకెళ్లిన కారు



ఎన్నార్పీ అగ్రహారంలో అదుపుతప్పి మురుగుబోదెలోకి దూసుకుపోయిన కారు

ఉండి: భీమవరం నుంచి ఉండి వైపు వెళుతున్న ఓ కారు సోమవారం అదుపుతప్పి మురుగుబోదెలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు వివరాలిలా ఉన్నాయి. భీమవరం నుంచి ఉండి వైపుగా వెళుతున్న ఓ కారు ఎన్నార్పీ అగ్రహారం వద్ద గల అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించే క్రమంలో అదుపుతప్పి కల్వర్టును ఢీకొని మురుగుబోదెలోకి దూసుకెళ్లింది. దీంతో కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో ఇద్దరు కంటే ఎక్కువ మంది ఉన్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులను వివరణ కోరగా, ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై ఎం.లక్ష్మణ్ చెప్పారు

విద్యుదాఘాతానికి జార్ఖండ్ వాసి మృతి

ఉండి: పొట్టకూటికోసం వలస వచ్చిన జార్ఖండ్ వాసి విద్యుదాఘాతానికి గురై మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్ రాష్ట్రం ధన్‌బాద్ జిల్లా కేషిడ్ గ్రామానికి చెందిన మాణిక్ బావురీ (24) భీమవరానికి చెందిన చేపల వ్యాపారి తమనంపూడి శ్రీనివాసరెడ్డి వద్ద పని చేసేందుకు నెల రోజుల క్రితం చేరాడు. ఉండి గణపవరం రోడ్డులో కాంక్రీట్ రెడీమిక్స్‌కు సమీపంలో పాత సిమ్మెంట్ రేకుల పరిశ్రమలో రొయ్యల ప్రోసెసింగ్ షెడ్‌ను ఏర్పాటు చేసే పనుల కొరకు మాణిక్ బావురీతో పాటు మరి కొంతమంది అక్కడ వచ్చారు. పనులు చేస్తుండగా ఆదివారం అక్కడే ఉన్న మోటార్ వైరు కిందపడి ప్రమాదకరంగా ఉన్నందున దానిని కొబ్బరిచెట్టుకు కట్టేందుకు ఇనుప నిచ్చెన వేసుకుని మరో కూలీ చందన్‌కుమార్ సహాయంతో చెట్టు ఎక్కాడు. కొబ్బరిచెట్టు వద్ద ఉన్న విద్యుత్ వైర్లకు నిచ్చెన తగలడంతో షాక్‌కు గురైన బావురీ నిచ్చెన పైనుంచి నిర్జీవంగా కిందపడిపోయాడు. అలాగే నిచ్చెన పట్టుకున్న చందన్‌కుమార్ కూడా షాక్ తగిలి మాటలేకుండా పడిపోయాడు. ఇద్దరినీ ఉండి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, మెరుగైన వైద్యం నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బావురీని పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు నిర్ధారించారు. మరో వ్యక్తికి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. చందన్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం.లక్ష్మణ్ సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో 12 మేక పిల్లల మృతి



మృతి చెందిన మేక పిల్లలు

చాత్రాయి: చనుబండ గ్రామంలో వీధి కుక్కల దాడిలో 12 మేక పిల్లలు మృతి చెందాయి. వివరాలిలా ఉన్నాయి. గ్రామంలో మోదుగు జోజికి చెందిన 12 మేక పిల్లలను సోమవారం మధ్యాహ్నం దొడ్డిలో పెట్టి భోజనానికి ఇంటికి వెళ్లాడు. గుంపులుగా వచ్చిన వీధికుక్కలు దొడ్డిలో ఉన్న మేక పిల్లలపై దాడి చేసి చంపాయి. నాలుగు నెలల్లో వీటిని రూ.లక్షకు అమ్ముకునే వాడినని బాధితుడు వాపోయాడు.

వైఎస్సార్ సీపీలోకి కాంగ్రెస్ నాయకులు

పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి వనిత



ద్వారకాతిరుమలలో భీమేశ్వరరావుకు పార్టీ కండువాను కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి తానేటి వనిత

ద్వారకాతిరుమల: జగనన్న సంక్షేమ పాలనకు ఫిదా అయిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని రామన్నగూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు భారీ బైక్ ర్యాలీగా బయల్దేరి ముందు శ్రీవారి సన్నిధికి చేరుకున్నారు. స్వామివారి పాదుకా మండపం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం వారు స్థానిక కాపు కల్యాణ మండపానికి చేరుకున్నారు. అక్కడ మంత్రి వనిత భీమేశ్వరరావుకు, అలాగే పెండ్లి రవీంద్ర, జె.సత్యన్నారాయణ, కె.వెంకటేశ్వరరావు, పి.భాస్కరరావు తదితరులకు కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వనిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆ పార్టీ మండల కన్వీనర్ వైఎస్సార్ సీపీలో చేరడం శుభపరిణామమని అన్నారు. ఆయన సేవలు తమ పార్టీకి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం భీమేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పాలనకు ఆకర్షితులమై వైఎస్సార్ సీపీలో చేరామన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, ఎంపీపీ బొండాడ మోహిని, జెడ్పీటీసీ సభ్యులు చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, ఆచంట బన్ను, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, బొండాడ వెంకన్నబాబు, మానుకొండ సుబ్బారావు, జిత్తుక శ్రీను, పాకలపాటి శ్యామ్ కుమార్, షేక్ ఇస్మయిల్, దాము, కాసన్న వెంకటేశ్వరరావు, యాదాల శ్రీను, గొర్రెల పల్లాలు, పెండెల విజయ్ తదితరులున్నారు.

14 నుంచి శ్రీవారి సాయంకాల్చారన వేళలో మార్పు

ద్వారకాతిరుమల: శ్రీవారి సాయంకాలార్చన సమయంలో ఈనెల 14 నుంచి మార్పులు చేసినట్లు ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు సోమవారం చెప్పారు. ప్రస్తుతం సాయంత్రం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు ఈ అర్చన జరుగుతోంది. అయితే 14 నుంచి మీన సంక్రమణం సందర్భంగా సాయంకాలార్చన 5:30 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహిస్తామని ఈవో తెలిపారు. ఆ తర్వాత నుంచి భక్తులకు శ్రీవారి దర్శనాన్ని కల్పిస్తామని తెలిపారు.

సోమేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.10.37 లక్షలు



సోమేశ్వరస్వామివారి ఆలయ హుండీ లెక్కిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం గునుపూడిలో వేంచేసియున్న శ్రీసోమేశ్వర జనార్దనస్వామి వార్ల దేవస్థానంలో సోమవారం హుండీలు తెరిచి లెక్కించగా రూ.10,37,912 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం ఈఓ డి.రామకృష్ణంరాజు చెప్పారు. భక్తులు, ధర్మకర్తలు, గ్రామస్తుల సమక్షంలో 58 రోజుల అనంతరం హుండీలు తెరచి లెక్కించగా ఈ ఆదాయం వచ్చిందన్నారు. ఈ లెక్కింపులో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కుర్మదాసు సత్యశ్రీనివాస్, నాచు శ్రీవల్లి, లక్కు త్రిమూర్తులు, నల్లం రఘుబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, సోమాదుల లీలా ఈశ్వరి, తాణాల రామకృష్ణ పాల్గొన్నారు.

బలివేలో రూ.14.47 లక్షలు

బలివే (ముసునూరు): మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా బలివే రామలింగేశ్వరస్వామి ఆలయానికి హుండీ ద్వారా రూ.14లక్షల 47 వేల 371 ఆదాయం లభించినట్లు ఈఓ నల్లూరి సతీష్‌కుమార్ చెప్పారు. సోమవారం ఆలయం వద్ద ఉత్సవాల అధికారి హరిప్రకాష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ, రెవెన్యూ, పోలీస్ శాఖాధికారుల సమక్షంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది స్వామివారికి రూ.4 లక్షల 11వేల 671 అదనంగా ఆదాయం లభించిందన్నారు. సర్పంచ్ రావు ప్రవీణ సుధాకర్ దంపతులు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ నాగుల నాగేశ్వరరావు, సభ్యులు జితేంద్ర, రాంబాబు, లక్ష్మణరావు, పెద్దలు చెన్నయ్య, చిట్టిబొమ్మ సూరిబాబు, నాయుడు సత్యనారాయణ, రాము పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణా ముఠా అరెస్టు

- ఇద్దరి నిందితులకు రిమాండ్ మరో ముగ్గురిపై కేసు
- 220 బాటిళ్ల అరుణాచల ప్రదేశ్ మద్యం స్వాధీనం
- వివరాలు వెల్లడించిన తాడేపల్లిగూడెం డీఎస్పీ మూర్తి



తణుకులో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ మూర్తి, చిత్రంలో పట్టుబడిన మద్యం, నిందితులు

తణుకు: పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం దిగుమతి చేసుకుని స్థానికంగా అధిక ధరలకు విక్రయిస్తున్న ముఠా సభ్యులను సోమవారం తణుకు పోలీసులు అరెస్టు చేశారు. అరుణాచల్ ప్రదేశ్ నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం కర్రావారి సావరం గ్రామానికి చెందిన బోయిన బాలాజీ, రాజమహేంద్రవరానికి చెందిన తుమ్మల రాధాకృష్ణ గిరీష్‌కుమార్‌లను అరెస్టు చేసి వారి వద్ద రూ.1.20 లక్షల విలువైన 220 మద్యం బాటిళ్లతోపాటు కారు, ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు తణుకులో తాడేపల్లిగూడెం డీఎస్పీ డీఎస్ఆర్‌వీఎస్ఎన్ మూర్తి వివరాలు వెల్లడించారు. బాలాజీ చెడువ్యసనాలకు లోనై సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తన స్నేహితుడు లారీ డ్రైవర్ ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామానికి చెందిన ఇజ్జాడ పాపినాయుడుకు చెప్పడంతో కిరాయిల నిమిత్తం పొరుగు రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అక్కడ తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి బాలాజీకి ఇస్తున్నాడు. ఈ క్రమంలో నెల క్రితం అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన 240 ఫుల్ బాటిళ్లను బాలాజీకి ఇచ్చాడు. వీటిలో 12 బాటిళ్లను ఇల్లిందలపర్రు గ్రామానికి చెందిన గండ్రోతు ఏసుకు, మరో 8 బాటిళ్లను ఉరదాళ్లపాలెం గ్రామానికి చెందిన మాకా రాజేష్‌కు ఇచ్చాడు. తన వద్ద మిగిలిన 220 బాటిళ్లను రాజమహేంద్రవరానికి చెందిన తుమ్మల రాధాకృష్ణ గిరీష్‌కుమార్‌కు ఈనెల 10 ఆటోలో తీసుకువచ్చి గిరీష్‌కుమార్‌కు చెందిన కారులో ఎక్కిస్తున్నారు. సమాచారం అందుకున్న పట్టణ సీఐ ఎం.నాగరాజు, ఎస్సై కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి 220 మద్యం బాటిళ్లతో పాటు కారు, ఆటో సీజ్ చేసి వారి నుంచి రూ.6 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇజ్జాడ పాపినాయుడు, మాకా రాజేష్, గండ్రోతు ఏసుబాబులను పరారీలో ఉన్నట్లు డీఎస్పీ వెల్లడించారు. నిందితులు బాలాజీ, గిరీష్‌కుమార్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. ఈ కేసులో సహకరించిన సీఐ నాగరాజు, ఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుళ్లు జి.శ్రీనివాస్, టి.రవి, షేక్ అక్బర్‌లాల్, ఆర్ఎండీవీ ప్రసాద్, డి.వెలగేశ్వరరావు, ఎంపీవీ శివాజీ, జి.మురళీలను డీఎస్పీ మూర్తి అభినందించారు.

పోషకాహారంతో సంపూర్ణ పోషణ

- పోషకాహారం ఆవశ్యకత తెలిపేలా పక్షోత్సవాలు
- ఈ నెల 23 వరకు అంగన్‌వాడీల ఆధ్వర్యంలో నిర్వహణ
- గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణకు చర్యలు
- జిల్లాలోని 1,562 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కార్యక్రమాలు



పాలకొల్లులో పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

భీమవరం (ప్రకాశం చౌక్): బాలింతలు, గర్భిణుల్లో రక్తహీనత నివారణే లక్ష్యంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం 10 రకాల పోషకాహార పదార్థాలతో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లను నెలనెలా అందిస్తోంది. అయితే ఈ పోషకాహారం బాలింతలకు, గర్భిణులకు చేసే మేలుపై మరింత అవగాహన కల్పించడానికి ఈ నెల 9 నుంచి 23వ తేదీ వరకు పోషకాహార పక్షోత్సవాలను అంగన్‌వాడీల ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రతి రోజూ పోషకార ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమాలను అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 20 మండలాల్లోని 1,626 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార పక్షోత్సవాలు జరుగుతున్నాయి.

10 రకాల పోషకాహార కిట్

గర్భిణులకు, బాలింతలకు 10 రకాల పోషకాహార కిట్‌లు అందిస్తున్నారు. ఈ కిట్‌లో 3 కిలోల బియ్యం, కిలో కంది పప్పు, 450 గ్రాముల ఆయిల్, 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు, కిలో రాగి పిండి, కిలో జొన్నపిండి, కిలో అటుకులు, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల చిక్కి తదితర పదార్థాలను పోషకాహార కిట్ ద్వారా ప్రతి నెలా ప్రభుత్వం అందిస్తోంది. జిల్లాలో మొత్తం 1,626 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వాటి ద్వారా బాలింతలు 7,388 మంది, గర్భిణులు 8,996 మంది మొత్తం 16,384 మందికి నెలనెలా ఇంటికే వైఎస్సార్ పోషకాహార కిట్‌లు పంపిణీ చేస్తున్నారు. పక్షోత్సవాల్లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ లెర్నింగ్ కార్నర్‌లను ప్రోత్సహించడం, కమ్యూనిటీ కేంద్రీకృతమైన ఖేల్ ఔర్ పథో ఈవెంట్ నిర్వహణ, మిల్లెట్ ఫోకస్డ్ కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్‌లు, స్థానిక పోషకాహార నిపుణుల ద్వారా అవగాహన కల్పించడం, పోషకాహార లోపంపై అవగాహన కార్యక్రమాలు, వంటల పోటీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు పోషకాహారం ఆవశ్యకతపై అవగాహన, గర్భిణులకు రెగ్యులర్ చెకప్‌లపై అవగాహన, రక్తహీనత కలిగిన గర్భిణుల గుర్తింపు, ప్రీస్కూల్‌లో తల్లిదండ్రుల ప్రమేయం వివరించడం, ఆరోగ్య పరీక్ష శిబిరాలు, నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ, స్వచ్ఛత దినోత్సవం, బొమ్మల తయారీ, గర్భిణులకు యోగాపై అవగాహన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

పోషకాహారంతో ఆరోగ్యం



పోషకాహారం ఆరోగ్యానికి చేసే మేలును వివరించడానికి ఈ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నాం. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారంతోపాటు స్థానికంగా లభించే పోషకాహారం, సులభంగా తయారు చేసుకునే వంటకాలపై అవగాహన కల్పిస్తాం. రక్తహీనత నిర్మూలన, ఆరోగ్య జాగ్రత్తలపై ఈ పక్షోత్సవాల్లో వివరిస్తున్నాం. ఈ నెల 23వ తేదీ వరకు ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– సుజాతరాణి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ

నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

ఆగిరిపల్లి: పదేళ్ల పాటు నూజివీడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా వాడుకుని అనేక సార్లు తనకే టికెట్ కేటాయించానని తెలిపి ఎన్నికలు వచ్చేసరికి టికెట్ ఇవ్వకుండా నమ్మించి దగా చేసిన వ్యక్తి చంద్రబాబునాయుడు అని నూజివీడు నియోజకవర్గ టీడీపీ మాజీ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరావు అన్నారు. ఆదివారం రాత్రి ఆగిరిపల్లిలో ముద్రబోయిన వెంకటేశ్వరరావు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీలో కొంతమంది అగ్రకుల నాయకులు ఎన్నోసార్లు అవమానించినా భరించానన్నారు. టీడీపీ కోసం పదేళ్లు కష్టపడిన తనను పక్కనపెట్టి రూ.కోట్లు దండుకుని నూజివీడు టీడీపీ టికెట్‌ను వేరే వ్యక్తికి అమ్ముకున్నారని మండిపడ్డారు. పెనమలూరు నుంచి వలస వచ్చిన టీడీపీ అభ్యర్థి అవినీతి గురించి ప్రజలు కథలుగా చెప్పుకుంటున్నారని అన్నారు. టీడీపీలో బీసీలకు విలువ లేదని వాపోయారు. నూజివీడులో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి టీడీపీని నామరూపాలు లేకుండా చేస్తానని ముద్దరబోయిన హెచ్చరించారు.



ఆగిరిపల్లిలో మాట్లాడుతున్న ముద్దరబోయిన

సుపరిపాలన అందిస్తున్న జగన్

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



బొంతువారిపాలెంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరావు

అత్తిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా భావించి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం అత్తిలిలో పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ వలంటీర్ల ద్వారా గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందుతున్నాయన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులతో గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యస్థాపన సాకారం అయ్యిందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్ భవనాలను నిర్మించడంతో ప్రజలకు సత్వర పౌరసేవలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆర్థిక ప్రయోజనాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని మరింత ఆర్థికంగా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనను దేశ వ్యాప్తంగా రాష్ట్రాలన్నీ ఏపీవైపే చూసే పరిస్థితి కలిగిందన్నారు. మనకు ఏ ప్రభుత్వ సమయంలో మంచి జరిగిందో, ఏ ప్రభుత్వం సాయం చేస్తుందో కూడా ప్రజలు గమనించాలని సూచించారు.గత చంద్రబాబు ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య పరిపాలనలో తేడాను గమనించాలని, జగనన్న ప్రభుత్వం పేదలకు సాయం చేసే ప్రభుత్వమని స్పష్టం చేశారు. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పేదలకు చెందాల్సిన డబ్బును గాదెకాడ పందెకొక్కుల్లా దోచుకుతిన్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో అధికారం చేపట్టడానికి మీఅందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో సంక్షేమపాలన కొనసాగుతుందని, లేకపోతే మరలా ప్రజా ధనాన్ని దోచుకునే పాలకులు వస్తారని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికలలో ఓట్లు అడగానికి మూడు కండువాలు వేసుకుని వస్తారు, వారిమాటలు నమ్మి మోసపోవద్దని మంత్రి హితవు పలికారు. అత్తిలిలో రజకుల వీధిలో గణపతి ఆలయాన్ని పునః నిర్మిస్తానని రజక సంఘానికి మంత్రి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా అత్తిలి రజకవీధిలో రూ. 12లక్షలతో నిర్మించిన రజక సంఘం మొదటి అంతస్తును, అత్తిలి పెద పేటలో రూ. 10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును, బొంతువారిపాలెంలో రూ. 24 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. బొంతువారిపాలెంలో నూతనంగా నిర్మించే సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. పాలి గ్రామంలో వైఎస్సార్ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ముఖ ద్వారాన్ని మంత్రికారుమూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, మండలపార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు అద్దాల జానకి, అత్తిలి, పాలి సర్పంచ్‌లు గంటా విజేత నాగరాజు, కేతా గౌరీపార్వతి, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, అత్తిలి టౌన్ అధ్యక్షుడు పోలినాటి చంద్రరావు, మాజీ ఏఎంసీ చైర్మన్‌లు కూనపరెడ్డి జయరాజు, కందుల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమిల్లి నాగమణి, జిల్లాపార్టీ నాయకులు రామిశెట్టిరాము, సబ్బితి రాజేష్, నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, గంటా నాగరాజు, గారపాటి నాగరాజు, తమ్మాబత్తుల రాము, బాలజీరెడ్డి, కాసగాని అబ్బులు, కేతా రఘురాం, కసిరెడ్డి బాలజీ, రాగిరెడ్డి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఒక్క ఓటుతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తు



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న నిట్ విద్యార్థులు

తణుకు టౌన్: ఒక్క ఓటుతో రాష్ట్రానికి మంచి భవిష్యత్తును సాధించవచ్చని విశ్రాంత ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్ కోరారు. సోమవారం తణుకులోని సురాజ్య భవన్‌లో సామాజిక న్యాయ పోరాట సమితి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలు, పౌర సంఘాల కర్తవ్యం? అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పేరూరి మురళీకుమార్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ రాజ్యాంగానికి ముప్పు వాటిల్లుతుందేమోనన్న భయం ఇప్పటి వరకూ వాడలేదని చెప్పారు. ఈకార్యక్రమంలో గొల్లపల్లి అంబేద్కర్, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్ మనోరమ, ఎస్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ నీలం మాల్యాద్రి, మర్రె అబ్రాహం, జన విజ్ఞాన వేదిక అధ్యక్షుడు డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్, యూనివర్సిటీ డెమోక్రసీ ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ అబ్బయ్య, జేఎస్‌టీయూ ప్రొపెసర్ కృష్ణారావు, తణుకు స్టడీ సర్కిల్ కార్యదర్శి డాక్టర్ బీ రమేష్ చంద్రబాబు, లెక్చరర్ సత్యనారాయణ, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ మెరిపో జాన్‌రాజు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడి దాన ప్రసాద్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి పొడుగు రాము, లతో పాటు వివిధ రంగాల ప్రముఖులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

తాడేపల్లిగూడెం: ఓటు వజ్రాయుధం లాంటిదని, ఈ హక్కు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ నిట్‌లో సోమవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో నిట్ స్టూడెంట్స్‌వెల్ఫేర్ డీన్ జీబీ.వీరేష్‌కుమార్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైందన్నారు. దేశభవిష్యత్‌ను ఓటే నిర్ణయిస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు స్వచ్ఛందంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటుకు నోటు తీసుకోకుండా సమాజానికి మేలు చేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. చైతన్యవంతంతో ఓటు వేయాలని చెబుతూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

క్లుప్తంగా

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి



విద్యార్థులతో యూనివర్సిటీ ఆఫ్ రోవాన్ ప్రొఫెసర్ రామానుజాచారి

తాడేపల్లిగూడెం: విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని యూనివర్సిటీ ఆఫ్ రోవాన్ ప్రొఫెసర్ రామానుజాచారి నన్నయ్య కళాశాల ప్రాంగణంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను కోరారు. ఫార్మసీ విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదువులో క్లిష్ట పరిస్థితులను అధిగమిస్తూ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఉపాధి, ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.అశోక్, కెమిస్ట్రీ కోర్సు సమన్వయకర్త పుత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ఇరగవరం: విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో పాటు దాతలు అందిస్తున్న సదుపాయాలు వినియోగించుకోవాలని కె ఇల్లిందలపర్రు సొసైటీ అధ్యక్షుడు మల్లిరెడ్డి నాగార్జున అన్నారు. సోమవారం మండలంలోని కె ఇల్లిందలపర్రు జెడ్పీహైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు, డైరీలు, మల్లిరెడ్డి నాగార్జున 60 విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు కుంచే నాగబాబు, కంచి సుబ్రమణ్యం, జిడ్ల గోపి, నరాలశెట్టి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకుందాం



ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): జగనన్నను మళ్లీ సీఎం చేసేందుకు కృషి చేయాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరావు, పదో వార్డు ఇన్‌చార్జ్ అడ్డాల నరసింహారావు తెలిపారు. 10వ వార్డులోని సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెనుగొండ ఆంజనేయులు, ఆలం ధనకొండ, దూదేకుల దస్తగిరి, అచ్యుత శ్రీనివాస్, గృహ సారథులు, నల్ల మంగతాయరు, గండిమేలు సుమ, రమ్య, ప్రసాద్, నాగలక్ష్మి, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

దువ్వలో పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం

తణుకు టౌన్: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పౌష్టికాహారం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు కోరారు. సోమవారం తణుకు రూరల్ మండలం దువ్వ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టిహార మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు వేల్పూరులో వైఎస్సార్ సీపీ నిరసన దీక్షలు

తణుకు టౌన్ : మండలంలోని వేల్పూరు గ్రామంలో రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించే 30 పడకల ఆస్పత్రి నిర్మాణాన్ని కోర్టులో కేసులు వేసి అడ్డుకున్న టీడీపీ నాయకుల తీరుపై ఈనెల 12వ తేదీ నుంచి గ్రామంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నట్లు వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నున్న దుర్గాప్రసాద్ తెలిపారు. వేల్పూరు, పరిసర గ్రామాలకు ఆధునిక వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో గ్రామం మధ్యలో ఆస్పత్రి నిర్మాణానికి రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు రూ. 6 కోట్ల నిధులు మంజూరు చేయించి జనవరి నెలలో నిర్మాణ పనులకు శంకుస్థాపనచేశారు. అయితే గ్రామానికి చెందిన తెలుగుదేశంలో నాయకులు గ్రామం మధ్యలో ఆస్పత్రి నిర్మాణం చేపట్టవద్దని,కోర్టులో కేసులు వేశారు. దీనితో ఆస్పత్రి నిర్మాణాన్ని అడ్డుకున్న టీడీపీ నాయకుల తీరుపై సామూహిక నిరసన దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు.

స్థాయికి అనుగుణంగా సిబ్బందిని పెంచాలి

తణుకు: పట్టణంలోని 150 పడకల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో స్థాయికనుగుణంగా 120 మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ అండ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సోమవారం తణుకులో జిల్లా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.అరుణకు మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

కాటన్ కృషితో గోదావరి జిల్లాలు సస్యశ్యామలం



గుమ్మంపాడులో సర్ ఆర్థర్ కాటన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: మండలంలోని గుమ్మంపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్ ఆర్థర్ కాటన్ దొర విగ్రహాన్ని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లాలను సస్యశ్యామలం చేసిన ఘనత కాటన్ దొరది అని అన్నారు. కాటన్ దొర నిర్మించిన ఆనకట్టతో ఆంధ్రా అన్నపూర్ణగా పిలవబడే ఉభయ గోదావరి జిల్లాలో అధికంగా వ్యవసాయ ఉత్పత్తులు సాగుఅవుతున్నాయన్నారు. కాటన్ చాలా ముందుచూపుతో చేసిన కృషి ఫలితంగా గోదావరి వాసులకు బంగారు పంటల్ని ఇచ్చిన వ్యక్తిగా చరిత్రకెక్కారన్నారు. కన్న ఊరిపై మమకారంతో ఉడతల ధనలక్ష్మి కాటన్ దొర విగ్రహం ఏర్పాటుతో పాటు గ్రామంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహాయాన్ని అందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విగ్రహదాత ఉడతల ధనలక్ష్మిని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వేగేశ్న ధనసత్యనారాయణరాజు, ఉపసర్పంచ్ రావూరి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు అద్దంకి శ్రీను, జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, గ్రామపార్టీ అధ్యక్షుడు నేలపాటి సుబ్బయ్య, ఏఎంసీ డైరెక్టర్ పెచ్చెట్టి రాము, బల్లిపాడు గ్రామసర్పంచ్ కసిరెడ్డి బాలాజీ, మాజీ సర్పంచ్ ఆకుల పండుస్వామి, ట్రస్టుబోర్డు చైర్మన్ తోట వెంకటేశ్వరరావు, ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్‌లు ధనుమూరి తాతాజీ, ఆకుల బులినాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు గుబ్బల ఆంజనేయులు, ఏఎంసీ మాజీ చైర్మన్ కూనపరెడ్డి జయరాజు, యాళ్ల సాధుసుందర్‌సింగ్, శింగంశెట్టి శ్రీనివాస్, ఆకుల చినబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బీమా పరిహారం అందజేత

తాడేపల్లిగూడెం: పోస్టల్ బీమా తీసుకొని ఆకస్మికంగా మరణించిన కుటుంబానికి చెందిన వ్యక్తులకు సోమవారం పోస్టల్ అధికారులు పరిహారపు సొమ్మును అందజేశారు. ఆకుతీగపాడులో నామినీకి పరిహారం సొమ్ము ఇచ్చారు. పెంటపాడు మండలం ఆకుతీగపాడుకు చెందిన సువర్ణరాజు గ్రామీణ పోస్టల్ బీమా తీసుకున్నారు. దురదృష్టవశాత్తు ఆయన మరణించడంతో ఆయనకు నామినీగా ఉన్న దీనమ్మకు పరిహారపు సొమ్ము రూ.1,17,111లను గూడెం పోస్టల్ సూపరింటెండెంటు ముత్యాల శ్రీనివాసు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెయిల్ ఓవర్సు జి.సుధీర్, బ్రాంచ్ పోస్టు మాస్టర్ జి.కృష్ణ, గ్రామ సర్పంచ్ డి.వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కె.వెంకట్రావు, సెక్రటరీ నాగదేవి తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా గూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి



వన్ స్టేషన్ వన్ ప్రొడక్టు స్టాల్ గూడెంలో



రెండు మూడు ప్లాట్‌ఫాంల మధ్య నిర్మిస్తున్న ఎస్కలేటర్

- మొదలైన ఎస్కలేటర్ పనులు
- నేడు వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని

తాడేపల్లిగూడెం: వాణిజ్య,వాణీ సమ్మిళిత కేంద్రంగా ఉన్న పట్టణంలో కేంద్ర ప్రభుత్వ రైల్వే స్టేషన్ల ఆధునికీకరణలో భాగంగా రూ.27 కోట్లతో శ్రీకారం చుట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా స్టేషన్‌లో సదుపాయాలు కల్పిస్తున్నారు. ఏ గ్రేడ్ స్టేషన్‌గా ఉన్న ఈ స్టేషన్‌లో పెద్ద రైల్వే స్టేషన్‌ల్లో మాదిరిగా రెండు ఎస్కలేటర్లను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఒక ఎస్కలేటర్ పని వేగవంతంగా సాగుతోంది. రెండో పట్టణాన్ని ఒకటో పట్టణంతో అనుసంధానం చేసే విధంగా చిన్నవంతెనను మార్గాన్ని సుగమం చేస్తూ కొత్త ఫుట్‌బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. మెట్రో ప్రాంతాల మాదిరి స్టేషన్ స్వాగత ద్వారం కొంగ్రొత్త హంగులతో రూపుదిద్దుతున్నారు. వన్ స్టేషన్ వన్ ప్రాజెక్టు కార్యక్రమంలో భాగంగా గూడెం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన నార ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రధాని వర్చ్యువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

మహిళా సాధికారతకు పెద్దపీట



మండపాకలో ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు

తణుకు టౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సాధికారతకు పెద్దపీట వేశారని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు తెలిపారు. సోమవారం తణుకు రూరల్ మండలం మండపాక గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకంలో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులకు రిజిరేస్ట్రేషన్ డాక్యుమెంట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపాక గ్రామంలో పేదలందరికీ ఇంటి స్థలాలు అందించేందుకు భూసేకరణలో తెలుగుదేశం నాయకులు కోర్టులో కేసు వేసి భూములు ఇవ్వకుండా అడ్డుకున్నప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొని గ్రామంలోని పేదలకు జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు ఇచ్చామని చెప్పారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం అందింజేశామని చెప్పారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షురాలు వై విజయమూర్తి, ఎంపీటీసీ సభ్యులు కాళ్ల సన్యాసిరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ ఉండవల్లి జానకి, నాయకులు పెండ్యాల మణికంఠ, రామారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు సీఎం జగన్‌తోనే సాధ్యం



బొబ్బరాజు పాలెంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి

ఇరగవరం: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు సీఎం జగన్‌తోనే సాధ్యం అని రాష్ట్ర పౌర సరఫరాల వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. సోమవారం ఇరగవరం మండలం రేలంగి శివారు బొబ్బరాజు పాలెంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహన్ని అవిష్కరించి పూల మాలలు వేసి నివాళ్లుర్పించారు. రాజ్యాంగాన్ని అనుసరించి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. అంబేద్కర్ చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించారు. నేటి బడుగు బలహీన వర్గాల పిల్లలు బాగా చదువుకుని అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, గ్రామా పార్టీ అధ్యక్షుడు పులుపు అనిల్, చేబ్రోలు పెద్దిరాజు, బోస్ ఎంపీటీసీలు, నడుంపల్లి రాంబాబు రాజు, మాల మహనాడు నాయకులు చీకటిమిల్లి మంగరాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్ల సురేష్, జాకబ్ రాజు, వీరమల్లు ఫణీంద్ర, కారుమంచి యోహను పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



కరాటే క్రీడాకారిణి వైష్ణవికి రూ. 15వేలు ప్రోత్సాహక సాయం అందజేస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: తణుకుకు చెందిన 11 సంవత్సరాల చిన్నారి బొర్రా సౌమ్యశ్రీ వైష్ణవి కరాటేలో చూపిస్తున్న ప్రతిభకు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు రూ.15వేలు ప్రోత్సాహక సాయాన్ని అందజేశారు. తణుకు మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం జాతీయస్థాయిలో ఈనెల 28 లక్నోలో నిర్వహించనున్న టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లనున్న నేపథ్యంలో మంత్రి కారుమూరి అభినందిస్తూ కారుమూరి సేవాసమితి ద్వారా ఈ ప్రోత్సాహకాన్ని అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే తపన నాకుందని జాతీయ స్థాయిలో తణుకుకు చెందిన చిన్నారి అత్యుత్తమ ప్రదర్శన చూపించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. గతేడాది డిశంబరులో చిత్తూరు జిల్లా కనిగిరిలో నిర్వహించిన కరాటే టోర్నమెంట్‌లో జిజుక్స్ విభాగంలో ఇచ్చిన ప్రదర్శన ద్వారా నేషనల్ స్థాయికి ఎంపికైనట్లు తండ్రి బొర్రా పోతురాజు తెలిపారు. లక్నోలో విజేతగా నిలిస్తే ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనేందుకు అర్హత సాధిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, రేలంగి రాంబాబు, జిలానీ, ఉమ్మిడిసింగ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



భవన నిర్మాణ కార్మిక కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కార్మిక నాయకులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): కార్మిక సమస్యల పరిష్కారం కోసం భవన నిర్మాణ కార్మికుల సంఘాన్ని పటిష్టం చేసుకోవాలని కోరుతూ మార్చి 15వ తేదీన తణుకులో జరగనున్న సంఘ జిల్లా 6వ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా ఆరోవ మహాసభ కరపత్రాలను తాడేపల్లిగూడెంలో సోమవారం భవన నిర్మాణ కార్యాలయంలో విడుదల చేశారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమసుందర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా పరిధిలోని భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు మూడు లక్షలు మంది ఉన్నారని, కార్మికుల జీవన స్థితిగతులు దుర్భరంగా ఉన్నాయని, వాటి పరిష్కారం నిమిత్తం ఈ సభలు జరుగుతున్నట్లు చెప్పారు. ఏరియా తాపీ వడ్రంగి సెంటరింగ్, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దువ్వా శ్రీను, ఏరియా నాయకులు పడాల శ్రీనివాస్, మెండెం జేమ్స్, అత్తిలి బాబిలు మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో కార్మికులు తరలి రావాలని కోరారు. కార్మిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధూమపానం అలవాటు మానుకోవాలి



తణుకు సేఫ్‌కేర్ సెంటర్‌లో పోస్టర్స్ ఆవిష్కరించిన డాక్టర్ రామకృష్ణ, సిబ్బంది

తణుకు అర్బన్: ధూమపానం అలవాటు మానవ శరీర అవయవాలను నిర్వీర్యం చేస్తుందని సేఫ్‌కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సుంకవల్లి రామకృష్ణ అన్నారు. ప్రపంచ ధూమపాన నివారణ దినోత్సవం సందర్భంగా తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలోని సేఫ్ కేర్ సెంటర్‌లో సోమవారం రోగులకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిగరెట్, బీడీ, చుట్ట వంటి పొగ ఉత్పత్తుల ద్వారా ఊపిరితిత్తులు పాడైపోయి గుండె జబ్బులు, శ్వాసకోశ వ్యాధులు తలెత్తడమే కాకుండా ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి కూడా సోకుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా సేఫ్‌కేర్ సెంటర్‌కు వచ్చే హెచ్‌ఐవీ వ్యాధిగ్రస్తులు ధూమపానం అలవాటును మానుకోవాలని రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే పరిస్థితుల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్ సోకే అవకాశం ఉందని వివరించారు. ధూమపాన నివారణ కోసం ధూమపానం అలవాట్లు ఉన్న వ్యక్తులు నెలరోజుల పాటు ప్రత్యేకంగా రూపొందించబడ్డ మందులు వాడితే ఇకపై ధూమపానం జోలికి వెళ్లలేరని చెప్పారు. అటువంటి మందులు ఇప్పుడు ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా పోస్టర్స్‌ను ఆవిష్కరించి మందులను ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీసీపీ కౌన్సిలర్ జి.సాధు, సేఫ్‌కేర్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ద్వితీయ సంవత్సరం లెక్కల పేపర్ 2-బి, జువ్వాలజీ-2, హిస్టరీ-2 పరీక్షలు సోమవారం తాడేపల్లిగూడెం 5 సెంటర్‌ల్లో ప్రగతి, జీఎంఆర్, ఆదిత్య, వాసవి, గోయంకా ఉమెన్స్ కళాశాలలో నిర్వహించారు. పరీక్షలకు 1,530 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 1,499 మంది పరీక్షలకు హాజరైయారు. 31 మంది పరీక్షలకు హాజరు కాలేదు. పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు ప్రతినిధులు వెల్లడించారు.